APEPDCL
Eastern Power Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 & ISO 27001:2005 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara, Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at: www.apeasternpower.com
e-mail: dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# అకస్మిక తనిఖీలతో హడలెత్తించిన అహ్మద్ నదీమ్

## నగరంలోని ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్లను తనిఖీచేసి సిబ్బందిపై అగ్రహం వ్యక్తంచేసిన సీఎండీ

విశాఖపట్నం,ఆక్టోబరు 27 : ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ గురువారం నగరంలోని విద్యుత్ కాల్ సెంటర్లను అకస్మికంగా తనిఖిచేసి అధికారులను అందరిని హడలెత్తించారు. ఇప్పటివరకు రివ్యూలుద్వారా సంస్థ పనితీరును మెరుగుపరుస్తున్న సీఎండీ అనుకోకుండా ఇలా అకస్మిక తనిఖీలు చేపట్టడంతో అధికారులు హడలిపోయారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంనుంచి బయలుదేరిన సీఎండీ నేరుగా సిరిపురంలోని విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రానికి వెళ్ళారు. కార్యాలయం ఆవరణలోని పరిశసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో అక్కడికి పిలిచి అధికారులను మందలించారు. వినియోగదారుల సేవా కేంద్రానికి వచ్చే వినియోగదారులకు తాగునిటిని అందించే మంత్రం అపరిశుభ్రంగా ఉండడంతో తీవ్ర అగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే వినియోగదారులకు పరిశుభ్రమైన మంచినీటి సౌకర్యం కల్పించాలని విశాఖపట్నం ఆపరేషన్స్ సర్కిల్ ఎస్.ఇ., పి.వి.వి.సత్యన్నారాయణను ఆదేశించారు. వినియోగదారుల సేవాకేంద్రంలో కలియతిరిగి వినియోగదారులతో స్వయంగా మాట్లాడి వారు చెప్పినవి విన్నారు. అధికారులు తనపక్కన ఉంటే వినియోగదారులు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తంచేయలేరని గ్రహించిన సీఎండీ వారిని భయటన ఉండాలని ఆదేశించడం విశేషం. కాల్ సెంటర్ లోపల ఉన్న ఫైల్లను కాల్ సెంటర్లో ఏర్పాటుచేసిన ఫిర్యాధుల స్వీకరణ పెట్టెలను పరిశీలించారు. కార్యాలంలో సూచన బోర్డులను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. బిల్లులు చెల్లింపు లైన్లో నిలబడిన వినియోగదారులతో స్వయంగా మాట్లాడి వారినుంచి వివరాలను సేకరించారు. బిల్లుల చెల్లింపునకు వచ్చే వినియోగదారులకు టోకెన్లు ఇవ్వాలని ఆ వరుస క్రమంలో కట్టించుకోవాలని కాల్ సెంటర్ మేనేజర్‌ను ఆదేశించారు. కాల్ సెంటర్ వినియోగదారులకు ఏర్పాటుచేసిన బాత్‌రూములను పరిశీలించారు. బాత్‌రూంలను పరిశుభ్రంగా ఉంచాలని, కాల్ సెంటర్‌లో వాడే చెత్తను బాత్‌రూంల వద్దపెట్టవద్దని అధికారులను ఆదేశించారు.

సిరిపురంలోని ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ ఎందరికో అదర్శమని దీనిని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. సిరిపురం అకస్మికతనిఖీలతరువాత గాజువాక నేరుగా వెల్లి అక్కడ కాల్ సెంటరును తనిఖీచేశారు. గాజువాక కాల్ సెంటర్‌లో వినియోగదారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని అదేశించారు. విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రం వద్ద వినియోగదారులకు నీడ ఉండేటట్టు చర్యలుతీసుకోవాలని, కాల్ సెంటర్‌లో వరుస క్రమంలో అన్ని విభాగాలు ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం గోపాలపట్నం కాల్ సెంటర్‌కు వెల్లారు. కాల్ సెంటర్ చాల ఇరుకుగా ఉండంతో అక్కడ మార్పులు చేపట్టాలని ఆదేశించారు. సీఎండీ వెంట డైరెక్టర్ ఆపరేషన్ హెచ్.వై.దొర, విశాఖపట్నం ఎస్.ఇ., పి.వి.వి.సత్యన్నారాయణ, కాల్ సెంటర్ జీ.ఎం. ఎం.మైఖేల్ తదితరులు పాల్గోన్నారు.

ఫోటోలను ఈమెయిల్ చేయడం జరిగింది.

To
All the Bureau Chiefs/Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam/Rajahmundry/Eluru/
Vizianagaram/Sikakulam

Dy.General Manager-Corporate Communication,
APEPDCL, Corporate Office, Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:27-10-11

Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

**PRESS NOTE**

# Surprise visit of CMD APEPDCL at Electricity Call Centers

Mr. Ahmad Nadeem surprise visits in Visakhapatnam City call centers

Visakhapatnam,October 27: The Eastern Power Distribution Company of AP Limited Chairman and Managing Director Mr. Ahmad Nadeem has conducted a surprise visit to Customer Care Centers in the city on Thursday. As soon as he entered the Siripuram call center at the time of its schedule opening, he expressed his anger upon the employees for not maintaining clean environment in front of call centere. He has enquired the consumers about the services provided in the call center are better. He also had gone through the sanitation facilities and other customers specialties like drinking water specialties etc. He said that all the employees are trying to provide better consumers service and practices to implement for improving consumers relations. He has issued instructions for arranging new Drinking water color and other specialties to the consumers who are visiting CSC. As part of his visit at Siripuram Call Center he has find one dustbin in the premises of call center and instructed the employees to remove the dustbin immediately. In his visit CMD inspected the bathrooms and store rooms and other points. He has ordered the call center manager for legible good signed boards and asked to keep self addressed cards for taking feed back.

After visiting of the CSC siripuram, CMD directly went to Gajuwaka Call Center and enquired about the services rendering by the officials. He has spoken with the consumers who is coming to solve their problems and getting new connections. He stated that good sign boards should be arranged in the CSC for improving quality. As part of the surprise visits he visited Gopalapatnam call center in the city. He issued orders for arranging call center at one places for the convenience. Along with CMD, Director (Operation) H.Y.Dora, S.E. PVV Satyanarayana, GM (CSC) M.Maikhal etc were followed with CMD.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam City,SKLM,VZM,East and
West Godavari Districts..

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:27-10-11

ఫోటో రైటప్





గురువారం ఉదయం నగరంలోని సిరిపురంలోని స్టేజ్-1 కాల్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీసేస్తున్న సీఎండీ అహ్మద్ నదీమ్. ఫోటో 1లో వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు వింటున్న దృష్యం 2. కాల్ సెంటర్ అధికారులకు సలహాలు ఇస్తున్న దృష్యం







గురువారం గాజువాకలోని ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ కాల్ సెంటర్‌ను అకస్మికంగా తనిఖీసేస్తున్న సీఎండీ అహ్మద్ నదీమ్. ఫోటో 1లో వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు వింటున్న దృష్యం 2. కాల్ సెంటర్ మెరుగుపర్చడానికి అధికారులకు సలహాలు ఇస్తున్న దృష్యం 3. విద్యుతం వినియోగదారులనుంచి ఫోటో , వేలిముద్రలు, సంతకాలను డిజిటల్ రూపంలో తీస్తున్న వాటిని పరిశీలిస్తున్నారు.